# శ్రీమద్రామాయణము

## గేయ కావ్యము

రచన:
"కళాసరస్వతి", "నాటక కళాప్రపూర్ణ"
ధూళిపాళ
సీతారామశాస్త్రి
రంగస్థల, సినీ నటులు

ఓం
శ్రీరామ - శుభ మస్తు
శ్రీ హనుమతే నమః

# ఆరణ్య కాండము

శ్రీమానిత శీలుండు - శ్రీరామచంద్రుండు
పాపాత్ముల బరిమార్చగ - పరమ ఋషుల బాలింపగ
కర్మిష్ఠుల గాపాడగ - గర్వయుతుల రాపాడఁగ
దండక కరిగెను తా, దన - తమ్ముని లక్ష్మణుని గూడి 1

సీతాదేవియు - జెంతనె యుండగ
మునివరులెల్లరు - మోదము గూర్చగ
బాధలు లేకయె - బహుళాటవిలో
కాలము సుఖముగ - గడపుచునుండెను 2

మృగముల జమ్ములు - మేకములు, పులులు
పికములు, గ్రద్దలు - శుకములు, కేకులు
కరి కేసరులును - వరమోదంబున
ఆశ్రమాంతముల - నలరుచునుండెను 3

ఆహితాగ్ని వర - అద్వైత గోష్ఠుల
సారాగమముల - చక్కని స్వరముల
ముచ్చట గొలుపుచు - మున్యాశ్రమంబుల
బ్రహ్మతేజమునపి - రాజిల్లుచుండెను 4

త్యాగమూర్తులౌ - రాగవిదూరులు
శాంతస్వభావులు - శమదమయుక్తులు
ఆశ్రమస్థులౌ - యఖిల మునులును
రాముని రాకదూ - రానసె గనుగొని 5

భగవానుడితఁడని - భక్తినైకె మోడ్చిరి
అందఱును గాపించి - రతిథి సత్కారముల్
తమకు దైత్యుల వలన - దారసిలు కష్టముల

సర్వంబు జెప్పుకొని - సాకుమని వేడిరి 6
అట్టహాసముతోడ - నాస్యంబు దెఱచుకొని
విరాధుఁడరుదెంచి - వేడినిట్టూర్పులను
రామవిభుభార్య, సీ - తా మానినీ మణిని
రొండి నన్నిడిపోవు - చుండనయ్యసురుఁడు 7

సునిశితాస్త్రంబులను - సోదరుల్వేడువగా
విలవిలలాడుచును - పృథివిపై గూలెను
తన్నుచును, గ్రుద్దుచును - తలమీద మోదుచును
తలదెగఁగొట్టగా - ధరణినింబాసెను 8

అటుమీద శరభంగు - నాశ్రమముజేరిరి
అమ్మౌని రఘురాము - నానందమున గాంచి
ప్రజ్వలింపగజేసి - పావకుని, మంత్రముల
అగ్నిముఖమున తా - నజులోకమునకేగ 9

మున్యాశ్రమంబులను - ముదమొప్పగాంచుచు
ఆయా మునీశ్వరుల - కభయంబులొసగుచు
ముదిత, సౌమిత్రుల - ముచ్చటల్ వినుచు
అలయగస్త్యమునీంద్రు - నాశ్రమముజేరిరి 10

అమ్ముని పదాబ్జముల - కందఱును మ్రొక్కిరి
ఆతిథ్యములనిచ్చి - యా ముని శ్రేష్ఠుఁడు
రహిమీర ధర్మశా - స్త్రంబులను బోధించి
అక్షయాంబ కవితతి - యమ్ముని యొసగెను 11

అటుమీద జనుచుండ - నమ్మువ్వురుంగాడి
దశరథుని స్నేహితుడు - తమిజటాయువువచ్చి
కుశలసంప్రశ్నముల్ - కూర్మిమైజేసె
ఆనందముప్పొంగ - నందఱును నెమ్మది 12

ఆకాశముల ముట్టు - నవనీజముల జుట్టి
కమ్మపూదేనెలం - గార్చులే దీవెల
కొమరారు దరులొప్పు - గోదావరీ నది
తటమునంగల పంచ - వటిజేరి యచ్చోట 13

రాముని యాజ్ఞ శీ - ర్షమ్మునందాలిచి
లక్ష్మణుండాకుటి - ల్లందంబుగాగట్ట
ఆతని నేర్పుకు - హర్షించి రాముండు
అక్కునంజేర్చి పెన్ - మక్కువన్ శ్లాఘించె 14

ప్రకృతి సౌందర్యంపు - ప్రతిబింబమన నిల్చి
అసురవధకు నాంది - యననొప్పునాయింట
శిస్తుగ వారలు - వాస్తుపూజలు జేసి
కాలిడిరద్దాన - కర్తవ్య దీక్షతో 15

ఇట్లుండ నొక్కనా - డింతి యొండరుదెంచి
"నలువొప్ప బిల్తురు - నన్ను శూర్పణఖంచు
అసురపతి రావణుం - డగ్రజుండగునాకు
పాలింపుమీ నన్ను - ప్రణయనాథుండవై 16

ఈపిల్ల నీకుదగు - నిల్లాలుగాదు
ప్రియము బొంగారంగ - బెండ్లియాడుమునన్ను
సకల సౌఖ్యములిత్తు - సౌభాగ్యమిత్తంచు"
బాతరలనాడుచు - పాటలను బాడెను 17

రాముండు గ్రహియించి - రాక్షసస్త్రీ మదిని
"అతని చెంతకుజేరు - మంగీకరించును"
అనుచులక్ష్మణుజూపె - నారామచంద్రుండు
వెంటనే శూర్పణఖ - వెళ్ళి ప్రేమముదెలుప 18

లక్ష్మణుండొప్పనని - రాముకడకేగుమన
కాముకి శూర్పణఖ - కనలి సీతమ్మను
మ్రింగనుంకింప, సౌ - మిత్రితాదూకి
ముకుచెవుల్ చురకత్తి - మొదలంటగోసె 19

బొబ్బలం బెట్టుచు - భోరుమని శూర్పణఖ
ఖరుని చెంతకుబోయి - కన్నీరు గార్చెను

దాని మాటలు నమ్మి - దైత్యేశుఁడప్పుడు
కోపంబురేకెత్తి - కొంతసైన్యమునంప 20

ఒక్కకోలనె రాము - డుక్కుదక్కించె

చండ్రనిప్పులురాల - గండ్లవెంబడిఖరుఁడు
వెడలెను పదునాల్గు - వేలసైన్యమ్ముతో
రామలక్ష్మణులను - రణమునం బరిమార్ప 21

అంబరంబున నిల్చి - యసురారులందఱు
ధర్మమేజయమంచు - దామిచ్చిరాశీస్సు
రాముఁడొక్కడెతోడు - రవ్వంతయునులేక
అసురులందఱి నంపె - యమునింటికతిథులుగ 22

చారుండ కంపనుడు - జని లంకలోపలికి
పదితలల్ గలవాని - పాదములకెఱఁగి
ఖరదూషణాదులు - గడచినారనియె
జనస్థానమందున్న - జనులంతబెద్దిరనె 23

రణధీరుఁడౌ రఘు - రాముండు జంపెనని
దాశరథి గెలువనీ - తరముకాదనియె
ఆతనిం గెలుచుటకు - ననువైన మార్గమ్ము
ఒక్కటే గలదంచు - నిక్కరణి బలికె 24

చారుతరశుభగాత్రి - సౌందర్య నేత్రి
అతిలోక సుందరి - యారామునిల్లాలు
ఆనాతి విడిగడె - యాతండు మనలేడు
ఆమెనీకబ్బునెడ - నఖిలమ్మునీదియగు 25

విని యాపె మాటలను - వెంటనే రథమెక్కి
మారీచుతోగూడి - మంతనమ్ములు సలిపి
ఎట్లయిన సీతమ్మ - నెత్తుకొని రమ్మనగ
మారీచుడొప్పకయె - మరలిపొమ్మనుడు 26

విగతార్ధుడైతోన - పీటికింజేరగ

పిధవా తి కా ము కి - వేగయాశూర్పణఖ
రాసిదుఃఖ ముబల్కి - రాబట్టి నటియించి
గోరంతలనుజెప్పె - కొండంతలనుజేసి 27
చంద్రికాదరహాస - సంపూర్ణశశి ముఖి
పతిహిత చారిత్ర - భవ్యకాంచనగాత్రి
ప్రాణసమానశ్రీ - రాముని కా సీత
జానకిని బొందని - జన్మమదియేల? 28

ప్రల్లదంబులనాడె - పదితలలనిన్ను
ముక్కంటి నిభుడౌచు - మూడుగడియలలోన
నేలగూలిచెవాఁడు - నీదుసైన్యమునంచు
పురిగొల్పి రావణుని - భూపుత్రిఁదెమ్మన 29

శూరధర్మముపీడి - చోరవృత్తికి జొచ్చి
కామరూపిణియౌచు - గాంచనాంచితమౌచు
ఖరపిశాచంబులను - గైసేయబడిన
రథమునొండెక్కియా - రావణుండంత 30

మారీచునింటికి - మరలదాబోవగ
"అగ్గినిం దాకుట - అజ్ఞానమనియు
తాకినంగరములు - దహనమగునని", యన
నొప్పులెన్నోచెప్పి - యొప్పించె మారీచు 31

ఇద్దఱుంజేరిరి - యేడ్తెఱ నాకుటిలు
మాయామృగంబాయె - మారీచుడంతలో
రంగురంగులతోడ - రాజిల్లునాలేడిఁ
సీతమ్మ, దెమ్మంచు - జెలువునినేడ్వెడెను 32

లక్ష్మణుని జానకికి - రక్షగా నునిచి
ఇనవంశ తిలకుండు - ఇషువుదాజేబూని
చెంగుచెంగునదూఁకు - బంగారులేడిని
వెంబడించుచుబోయె - వేగపుంబరువుల 33

రాముడురికినకొద్ది - రంకువున్ దూకుచు
జిక్కినట్లే యుండి - పక్కనన్ గనుమాయు
బిట్టునలమటబెట్ట - పిసిపియారాముండు
శరమొక్కటల్లపై - సంధించి విడచిన 34

హా ధరాజాతా - హా లక్ష్మణాయంచు
ఆర్తిమైదూలుచును - హరిణమ్ము కూలెను
ఆర్తనాదము విన్న - యాజానకీదేవి
చింతాబ్ధిలో మున్గి - చెంత లక్ష్మణు గాంచి 35

రాము సేమము నరయ - రయముగా బొమ్మనె
మఱది చెప్పినమాట - మదిలోన దూర్చక
అనరాని పలుకుల - ననియె నాసీతమ్మ
మిత్రురూపున నున్న - శత్రువౌదీవు 36

అన్నచావునకెడద - నాశించుచుంటివి
అటుమీద నాపైన - నాశయుంగలదు
నీమనసు గనుగొంటి - నేనిన్నినాళ్ళకు
అందుకే నీవిప్పుడట - కేగకుంటివనె 37

పాపమా సౌమిత్రి - బాధతో తలవంచి
చేమోడ్పు సంధించి - చింతిలుచు నిట్లనియె
"నీవన్న మాటలకు - నేనెదంబొగులను
విధివ్రాత వింతయని - వేగెదను మదినంచు 38

ఇనశశాంకులె వచ్చి - యిటునిన్ను బిలిచినను
దేవాధిదేవులే - దిగివచ్చిరమ్మనిన
ఈ రేఖనుందాటి - యీవలకు రావలదు"

అనుచు నాలక్ష్మణుం - డటనుండి చనినంత 39

ఒయ్యనన్నటవచ్చి - యొకపారికాంక్షి
భవ్యముగ వల్లించె - "భవతి భిక్షాందేహి"

యతిపూజలొనరించ - యాయింతి సీతమ్మ

కాముకుండాయోగి - కమలాక్షి జానకిని 40

నఖశిఖాంతము ప్రేమ - నతి మీఱఁదాగాంచి
అభిధానమేమని - యామెనేయడిగెను
తెలుసుకొని విషయములు - తేటతెల్లముగ
కామరూపుఁడు వాఁడు - కామాగ్నికింజిక్కి 41
"ముల్లోకములజేఁడ - ముక్కంటి శిష్యుఁడను
అలసురల వ్రందించు - నతిలోక వీరుఁడను
కాలయమునిం గూడ - నేలద్రొక్కిన ఘనుడ
బ్రహ్మచే వరములు - బహుళముగ గొన్నాడ 42

నిన్ను బ్రేమించితి - నే రావణుఁడనంచు"
దారుణంబుగ బలికి - తాభిభీషికలను
అట్టహాసముజేయ - నాసుదతి మూర్ఛిల్ల
అంకమున జేర్చుకొని - స్యందనమునెక్కెను 43

హా రామరామయని - యారామయేడ్చుచు
పరుగిడెడి పక్షులను - పాఱెడి నదులను
వనజంతు తతులను - వరవేల్పుసంతతిని
తనగతిని రామునకు - త్వరితముగ దెల్పుమనె 44

ఘనతరువుపైనున్న - గ్రద్దతేనిని జూచి
పిలపించు చలివేణి - విశ్వమంతయు మ్రోగ
నాదుగతినెట్టైన - నాధునకు దెల్పుమని
కుయ్యిడుచు వేఁడెసుమ - కోమలి సీత 45

అనుడు నాపక్షీంద్రుఁ - డవలీలగాదూకి
జానకిని విడిపింప - జాలయత్నమొనర్చె
మారణాస్త్రంబులను - ఘోరయుద్ధము జరిగె
ఝళిపించి యసివాలు - జగములు బెగడొంద 46

నఱకెనా రావణుడు - వరగృధ్ర పక్షముల
జానకిని రక్షింప - జన్యమున దూకిన

జటాయువు వేగ - జనియెనా యమపురికి
పుణ్యమునకుంబోవ - పొడకట్టె పాపము 47

వనద మార్గంబునం - బనవుచుంజను సీత
అచలంబుపై జూచె - నగచరుల నైదుగుర
భూమీజయోచించి - రామునకు గుఱుతుగా
రత్నఖచితంబైన - రవణంబులనుదీసి 48

పొక్కుచునె సీతమ్మ - చక్కగా లెక్కించి
అంశుకాంచలమందు - నతినేర్పుగాగట్టి

కనులు చక్కగపిప్పి - కడలు బరికించి
ఆశరుని కనుగప్పి - యలగిరిని పిడిచెను 49

రహిమీర రావణుడు - లంకలో కాలిడి
మయునిర్మితంబైన - మాయమందిరమందు
అనయుడై తానుంచె - నారాముదేవేరి
గాపుంచె నెందఱనొ - కఱకు రక్కసలను 50

అంతటితోడనె యాగక - యాదుష్టుండసురవరుడు
పెక్కండ్రుబలశాలుర - నుక్కడీండ్రవేబిలచి

జానకీపతినిఁజంప - జనస్థానమునకంపి
ఆరాముండడగెనని - యతఁడూరడిల్లిమదిని 51

జానకింగనుగొనంగ - జనెను మరల మరులురేప

చనవుదోపబ్రతిమిలాడి - చలమొప్పగ బెదరించుచు
తనసిరిపెంపంతయును - దరుణిదెసన్ దాదెలుపుచు

నన్నొల్లగరాదెయంచు - నయగారముతెన్నొ పలికె 52

సామదానభేదమ్ములు - సాగకుండె నామెయొద్ద
కొంచమైన లొంగకుండ - చంచలాక్షి జనకజాత
"సిక్కంబుగ నావలనసె - సీదీపికి జేటువచ్చు
సీవుచచ్చిపోయినను - సేనొప్పుటజరుగద"సియె 53

అసినంతసె యాదుష్టుం - డసురనాథుడుగ్రలీల
కన్నుల సిప్పులు రాలగ - ఖండితముగ సిట్లుబలికె
"పదియురెండు మాసమ్ములు - పదిలముగా వేచియుందు
నాపైన స్నిను బొందెద - నయిష్టమ్ము జూపినను 54

వారివారాదులే తెంచిన - ఆపలేరునన్నాదట
సీనాథుడె దిగివచ్చి - సిన్నుగొనుట కల్ల, నన్ను
గడువులోన నొల్లకున్న - కాల్చితిందు సిన్న"టంచు
కోపంబున నేలదన్ని - కొఱకొఱఁ జూచుచుఁబోయెను 55

రాజాజ్ఞను మీఱక యా - రక్కసలందరువచ్చి
ఎక్కాలమునందైనను - నేయేవేళలనైనను
ఫలపుష్పంబులదఱచుగ - బ్రబలెడియా యుపవనము
ఘుమ్మంచును సౌరభముల - గుమ్మరించు నాయారామము 56

తుచ్ఛమైన కామవాంఛ - రెచ్చగొట్టగలదియైన
అశోకవనమ్మునకు - నాసీతంగొంపోయి
శింశుపవృక్షముక్రింద - జేరిచియామెనుమెల్లగ
కాపుండిరి కదలనీక - కఠినహృదయులెందరో 57

మారీచుని మ్రందజేసి - శ్రీరాముడు వచ్చుచుండ
తమ్ముడై నలక్ష్మణుండు - తనకొఱకై యెదురురాగ
సందేహముతెన్నొతోచి - డెందమందు, వెంటవెంట
ప్రశ్నపరంపరలనెన్నో - ప్రశ్నించెను ముద్దుతమ్మ 58

రెంటికింజెడినట్టి - రేవడై సౌమిత్రి
వరుసగా పివరించె - వదిన దుర్భాషలు

తనతప్పులేదని - తామొత్తుకొనుచు
మన్నింపుమనివేడె - యన్నకుంగైమోడ్చి 59

పరుగునవచ్చిరి - పర్ణశాలకువారు
సీమంతినీమణి - చెఱునప్పుగానమె
ఆకుటిల్లప్పుడు - అడవివలెదోచెను
నీరుపాఱనియట్టి - యేఱువలెనుండెను 60

కుంకుమములేనట్టి - కువలాక్షిముఖమట్లు
జలజహీనంబైన - కొలకునుంబోలి
పుష్పరహితంబైన - పూవుదోటంబలె
వెలవెలంబోయెనా - పెదురుబద్దలయిల్లు 61

చెట్టులంబుట్టలం - మెట్టలం, గోనలన్
కొండవాగులలోన - రెండుకొండలనడుమ
రేయనకబవలనక - రివ్వురివ్వనబోయి
వనమెల్లపెదకిరి - వనజాక్షిపొడగన 62

సీతగానమిజేసి - శ్రీరాముడప్పుడు
వేదురుంగొన్నట్లు - వికటదృక్కులతోడ
కన్నీటిధారలు - కాల్వలైపాఱగ
వాపోవుచుండెను - తాపత్నికొఱకు 63

ఏమొగముబెట్టుకొని - యేనయోధ్యకుబోదు ?
జానకినడుగుచో - జనకునకునేమందు ?
కౌసల్యయడుగ, నే - గతిబల్కువాఁడ ?
ననుచుపిలపించుచును - నాజానకీపతి 64

చింతిలుచులక్ష్మణుని - చెంతకుంజేరి
నామాటవినినీవు - నగరికింబొమ్ము
భద్రముగరాజ్యమ్ము - భరతునేయేలుమను
నాగరులకెల్లఱకు - నాచివరనుడియనుము 65

తొలిపాపఫలమును - మలువువారెవ్వరు?
నేప్రాణములవిడతు - నిచ్చోటనేయనుచు

పంచభూతమ్ములకు - పలుమారు ప్రణుతించి,

వివరింపుమన సీత - వెళ్ళిపోయిన జాడ 66

పక్షులొనరించిన - బాసలను గ్రహియించి
దక్షిణపు దిశవైపు - తరలిరా సోదరులు
సీతమ్మ జడపూలు - చేరువనె చూచిరి
ధరియించు రవణముల - ధరపైని గాంచిరి 67

ఎవ్వరో దివిజారు - లెత్తుకొని పోయిరని
ఆగ్రహంబున రాము - డుగ్రరూపము దాల్చి

"ఇంకింతు నంబుధులు - జంకింతు వాయువును
ఖరకరుం ఖండింతు - గ్రహరాశి దండింతు" 68

అనిపలికి శ్రీరాము - డల్లె ములికిం గూర్చి
విల్లునుం జేబూని - వికటాట్టహాసమున

జరుపుదిప్పుడె జగ - త్సంహార మనుచును
ప్రళయరుద్రుని బోలె ప్రబలముగ భాసిల్ల 69

తమ్ముడు సౌమిత్రి - దాసి శ్రీరాముని

చల్లని పలుకులను - శాంతింపజేసి
కంచెచేన్మేసినన్ - గాపుగతి యెట్లనుచు
సీతమ్మ కొఱకింక - చింతింపవలదనె 70

ఆమీద నడవగా - నతిఘోర రూపియై
అస్త్రమున దొరలెడు - యలజటాయువు గాంచి
ఆత్రపడి యడిగిరి - యలివేణి జాడను
రథముపై నిడుకొని - రావణుండరిగెనని 71

తానడ్డమేగగా - దనగతిట్లయ్యెనని
బ్రతుకనే మోయను - బాధయేలేదని
సీతమ్మ లంకలో - సేమముగ నున్నదని

చెప్పుచునె ముదిపులుగు - చేరెజమునింటికి 72

విధివిధానంబుగ - వేదమంత్రములతో
నగ్గియిడిప్రేతకు - నపరకర్మలొనర్చి
పతగేంద్రు సోదరుని - పరమపదమునకంపి
రామలక్ష్మణులంత - రమణి నెమకుచుసాగ 73

కనుగ్రుడ్లు సిక్కించి - కబంధుఁడసురుండు
మ్రింగెదను మిమ్మంచు - మీదబడనుంకింప
అఱవఱలుసేయ, న - య్యసుర హస్తముల
మునిశాపముక్తుడై - యనెకబంధుండిట్లు 74
సుగ్రీవుఁడనువాఁడు - సుగుణఖనియొక్కండు
ఋష్యమూకాద్రిపై - నెలమిమై వర్తించు
అతనిస్నేహమ్మునీ - వాచరించితివేని
తోడ్పడంగలడు, నీ - తొయ్యలిం రోయగా 75

పంపానది తీరమున - పరమపావనంబునై
అందమ్ములొలికించు - నతినీల కుంజముల
చంచరీ కాళితో - చండకరుని రోచులతో
మధురమై, మనోజ్ఞమై - మౌనివరుల నిలయమై 76

చల్లదనము వెదజల్లెడి - శబరి యాశ్రమంబునకు
రమణీయులౌ రామ - లక్ష్మణుల్ జనినంత
అర్ఘ్యపాద్యాదివిధిని - నవసిపుల బూజించి
మధుర మధుర ఫలములను - మహితభక్తి శబరియిడె 77

ఆరగించిరివార - లత్యంత ప్రీతిమై
ఆమెయోగక్షేమమడిగి - యంతనెఱిఁగి
శబరిభక్తి మదినిమెచ్చి - సంతసమున దేలివారు
సశరీరస్వర్గసుఖము - సమకూర్చిరి యామెకంత 78

ఇది శ్రీహనుమచ్చరణారవింద మిళిందాయమాన మనోవైభవ, ధూళిపాళ శంకరయ్య
రత్నమ్మల తనూభవ, సుజన విధేయ, కళాసరస్వతి, నాటకకళా

ప్రపూర్ణేత్యాది బిరుదాంకిత సీతారామశాస్త్రి ప్రణీతంబైన గేయరామాయణ కావ్యమందు ఆరణ్య కాండము

శ్రీ హనూమద్రామార్పణమస్తు

శ్రీ శ్రీ శ్రీ